# పెళ్ళి చూపులు ::

రచన:
ఆదిభట్ల పద్మావతి.

"హల్లో కవితా! వాడూయూవాంట్? ఏమిటి విశేషం మీ ఇంటినుండేనా? ఏమిటి టెలిగ్రాం? అని కవిత చుట్టూ మూగారు లలిత, కాంతి, లక్ష్మి, సుచరిత.

"అబ్బా ఒక్కనిమిషం ఆగండర్రా కదిలితే నన్ను చూడనివ్వండి అసలే నాకాళ్ళు చేతులూ వణికిపోతూవుంటే మధ్య మీరేమిటి తోచనీయకుండా" అంది కవిత నుదుటికి పట్టిన చెమటబిందువులను తుడుచుకుంటూ.

"అంత నీకాళ్ళూచేతులు వణికిపోతూవుంటే నేను చింపుతాను అని కవిత చేతిలోని కవరు అందుకుంది సుచరిత.

అందరూ సుచరిత చుట్టూ మూగారు "స్టార్ట్ ఇమీడియట్లీ" అని ఉంది, అరే ఏమిటి కవితా నువ్వు మీ ఊరునుండి వచ్చి నాలుగురోజులుకూడా అవలేదే మళ్ళా ఏమిటబ్బా యిది." కవితా మీ నాన్నగారు, అమ్మగారు! అంతా బాగున్నారా? అంది కాంతి కవిత కళ్ళలోకి చూస్తూ.

ఏమిటే కాంతా నీ ప్రశ్నలు, నాన్నగారి దగ్గరనుండి నిన్ననేకదా ఉత్తరం వచ్చింది. ఏమిటో అసలు విషయం నాకు అంతు పట్టడం లేదు.

ఆ....ఆహా .... అయింది ... నాకు అర్థం అయింది చెప్పనా మా అమ్మాయికి పెళ్ళిచూపులకని రమ్మని, అన్న లలిత మాటలకి అంతా గొల్లుమని ఒక్కసారి నవ్వసాగారు. కవితను చుట్టుముట్టి మా కవితమ్మ పెళ్ళికూతురాయనే.... అని కవితచేతులుపట్టి తిప్పసాగారు.

అబ్బా ఉండండర్రా బాబూ అంతా మీరనుకోవడమేనా లేక నా కేమైనా తోచనిస్తారాలేదా అని వాళ్ళ చేతులు విడిపించుకొని తన మంచంమీద పడుకొని దిండు మీద మోచేతులు ఆన్చి అరచేతుల్లో ముఖం పెట్టుకొని దీర్ఘాలోచనలో మునిగిపోయిన కవిత తెప్పరిల్లి నిజంగా పెళ్ళిచూపులే అయితే, నేను ఈ ఏడాది పెళ్ళిచేసుకోను. నా డిగ్రీ పూర్తి అవ్వాలి అప్పుడు నేను పెళ్ళి చేసుకోవడం ఏమర్రా నేనొక్కర్తినే వెళ్ళలేను అంచేత నాతో సుచరితనుకూడా తీసుకొనివెళ్ళి ఎల్లుండే తిరిగి వచ్చేస్తాం అంది కవిత.

కవిత తల్లి తండ్రులు ఎలమంచిలిలో ఉండటంచేత హైస్కూలు చదువు అక్కడవున్నంతవరకూ చదువుకున్న కవిత, కాలేజీలో జాయిన్ అయి పై చదువుతానని అనడంచేత, పెళ్ళి సంబంధాలేవీకుదరకుండా పోవటంచేత విశాఖపట్నం ఉమెన్స్‌కాలేజీలో చేర్చారు. అక్కడ తమ బంధువులెవరూ లేకపోవటంచేత తన స్నేహితుడైన రాఘవరావుగారి అమ్మాయికూడా అదేకాలేజీలో పి. యూ. సి. లో జాయిన్ చేస్తున్నానని లతను కవితనుకూడా తన ఇంట్లో ఉంచి చదివించమని అనటంచేత అతని మాటను కాదనలేక పోయారు శంకరరావుగారు. పి. యూ. సి. పూర్తి చేసి బియస్సీలో కాలుపెట్టారు కవిత, సుచరిత. చదువు చెప్పిస్తున్నప్పటికీ భార్య తొందర చేయడం వల్ల, నేను ఎప్పటికైనా ఆడపిల్లకి పెళ్ళిచేయాలని ఉద్దేశంతోనైతేనేమి స్కూల్ ఫైనల్ చదివేరోజులదగ్గరనుండి ఏవో సంబంధాలు వెతుకుతూనే ఉన్నారతను. పెళ్ళి సంబంధాలతో పద్దెనిమిది సంవత్సరాలకే విసిగిపోయిన కవిత ఇంక ఇక్కడే అమ్మా నాన్నలదగ్గరే వాళ్ళని అంటిపెట్టుకొనివుంటే వాళ్ళకి మరింత గుండెలమీద కుంపటి! కొంచెం దూరంగా వుంటేనే మరచిపోతారని అనుకున్న కవిత చదువులో ప్రకాశించింది. స్నేహితులతో కలిసి ఇంటి వాతావరణమే మరచిపోయింది. ఎప్పుడేనా శెలవలకని ఇంటికివెళితే మళ్ళా అమ్మ నాన్న చెవిలో పోరడం నాన్నగారు విసిగిపోవడం, భగవంతుడా ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో అని అనుకోవడం అలా సాగాయి కొన్నిరోజులు. ఇప్పుడు మళ్ళీ ఏమొచ్చిందో అని ఆలోచించుకుంటూ ప్రయాణానికి సిద్ధం అయింది సుచరితతో కలిసి కవిత.

* * *

బస్సుదిగిన కవిత, సుచరిత రిక్షాలో యిల్లు చేరారు. అంత ఇంద్రభవనం కాదు, అలాఅని చిన్న పెంకుటిల్లుకాదు ముందు మెట్లు ఎక్కుతూవుంటే ఎడమవైపు కుడివైపు విశాలమైన అరుగులు పైకి ఎక్కి లోపలికి వెళితే పెద్ద

బనియన్ల తయారింపులో
మా ప్రత్యేక తయారింపులు
★గాయత్రి ఫైన్_సరైన కొలత
★విస్పా ఫైన్_సరైన కొలత
★T.N.H స్పెషల్_సరైన కొలత
★హాంక్ కాంగ్_(రీసైజు)
★నైలాన్ బనియన్లు(రీసైజు)
TRADE MARK
ది నంజ[illegible] తిరుప్పూరు 2

హాలు, ఆ హాలుకి ఎడంవైపు ఒక గది కుడివైపు ఒక గది. ఆ రెండు గదులకీ, హాలుకి కలిపి పెద్ద సావిడి ఆ సావిడికి ఎడమవైపు ఒక స్టోర్ రూమ్ కుడివైపు ఒక రూమ్ ఆ సావిడీవాటి క్రిందకి వెళితే ఒక ప్రక్కకి వంటగది దాని ప్రక్కనుండి డాబాపైకి మెట్లు, పెరటిలో కొబ్బరి, అరటి, జామ, సపోటా, మందారం, గన్నేరు, చెట్లు, అరటి పాలాకి దగ్గరగా నుయ్యి. ఆ ఇల్లు చూడగానే ఎవరికైనా కవిత తండ్రి పెద్ద ఆస్తి పరుడుగా కాని పేదవాడిగా కాని కనుపించరు. వాళ్ళు మధ్యతరగతి కుటుంబీకులని చూడగానే గ్రహిస్తారు. ఇంటిని తోటనీ పరిశీలిస్తూ లోపలికి వచ్చింది కవిత వెనకే సుచరిత.

తలుపు తీసిన చెల్లెలు కాంతను ప్రక్కకు పిలిచిన కవిత "కాంతా నాన్నగారు నన్ను అర్జంటుగా రమ్మని టెలిగ్రాం యిచ్చారు ఎందుకు?" ముసిముసిగా నవ్వుకుంటున్న కాంత అక్క మొఖంలోకి చూస్తూ తమరిని చూసి కోడలికి ఎవరో వస్తున్నారుట ఈ రోజు సాయంత్రం అంది తలుపు గడియ పెడుతూ.

కాంత మాటలకి, చూసావా కవితా లలిత చెప్పింది పెంట్‌పర్సెంట్ కరెక్ట్ అయింది అంది కవిత భుజంమీద చెయ్యి వేసిన సుచరిత.

ఉండవేబాబూ అసలే బోరుకొట్టిచస్తున్నా ఈ పెళ్ళి సంబంధాలతో నీకు పరిహాసంగాను సరదాగానూ వుంది. నీకు మీ వాళ్ళింకా ఏ ప్రయత్నాలు మొదలుపెట్టలేదు.

ఆ అవసరంలేదే కవితా, మా బావ రీసర్చి చేస్తున్నాడు అది అయేసరికి వాడు డిగ్రీ ఆవాలన్నాడు అందుకే చదువుతున్నాను.

చూసావా ఇంట్లో వున్న పెండ్లికొడుక్కే డిగ్రీ కావాలని అంటున్నాడు కదా మరింక పై వాళ్ళకి చెప్పనక్కరలేదు తప్పులేదే వాళ్ళన్నది ప్రతివాడికి ఇదో పిచ్చి.

ఎవరో వచ్చినట్లు తలుపు తీసి మాట్లాడుతున్న శబ్దానికి వంటగదిలోంచి "ఎవరే కాంతా వచ్చింది" అంది కవిత తల్లి సత్యవతి.

"అక్క వచ్చిందమ్మా" అంది కాంత.

వచ్చావా కవితా ఇంకా రాలేదేమీ అని భయపడుతున్నానన్నది సత్యవతి కూతురికి ఎదురువస్తూ.

''ఎందుకురామా? మామూలుగా ఉత్తరం వ్రాసేరానేమో అని టెలిగ్రాం ఇప్పించావుగా ఇదే నీ పనే "అంది విసుగ్గా మొఖం పెట్టిన కవిత లేకపోతే ఏమిటే మొగాడికి మొగుడిలా ఎంత చదివితే మాత్రం పెళ్ళి చేసుకోవా ఏమిటి? మా డ్యూటీ మేం చేయాలిగా నీ తరువాత పిల్ల కూడా ఎదిగి నాకు గుండెలబరువైపోతోంది కదా వీలు చూసి దానికి చెయ్యాలి.

తల్లి మాటలకి మధ్యలోనే ఏమిటమ్మా నేనంటున్నది నేనేం పెళ్ళి చేసుకోకుండా ఇలా ఉండిపోతానని ఏకంగా చేయ లేదుగా. ఇన్ని చూసినా మీకు విసుగురాలేదా? ప్రైమువస్తే అదే అవుతుందని ఎందుకు వూరుకోని వుండకూడదు. నాకు వివాహం ఆయేరాతేవుంటే మీరేం ప్రయత్నాలు చెయక్కర లేదు. ఆ రాతేలేకపోతే మీరు ప్రయత్నాలు చేసిన లాభం లేదు.

బాగానేవుంది నువ్వు చెప్పిన మాట. మన ప్రయత్నాలు ఏమీ లేకుండా మీ పిల్లని ఇవ్వండి అని మన ఇంటికొచ్చి అడుగుతారా? అడుగుతారని మాసమాసాలు లెక్కపెడుతూ అంతవరకూ కూర్చోమన్నావా అందుకేనా? అన్నారు. అమ్మ కూర్చుందే బ్రహ్మకూర్చునని. ఇంక నన్ను అట్టే విసిగించకు వంటగదిలోకి వెళ్ళిపోతూ అంది సత్యవతి.

నిజమే అని చెప్పిన మాటనూ, ఎక్కడ ఎవరు వున్నారని ఎవరు చెపితే వాళ్ళ దగ్గరకి దోసెడేసి రూపాయలు ఖర్చు పెట్టుకొని పరుగులు పెట్టుకొని వెళ్ళడం, తీరా వెళ్ళేక వాళ్ళేవో సాకులు చెప్పడం. మా అమ్మాయికి చేసేక అబ్బాయికి చేస్తామనో లేక మా అబ్బాయికి ఉద్యోగం

ఇంకా పరమనెంటు కాలేదనో, తీరా వచ్చి వాళ్లు పిల్లను చూసుకున్నాక వాళ్ళకి కావలసినంత కట్నం ఇవ్వలేమేమో అని నా కూతురని నేను పొగుడుకోవడం కాదుగాని బంగారంలాంటి నా కూతురికి లేని వంకలు చెప్పడం వాళ్ళకి ఇల్లు వున్నాయో లేవో మరి ఇంతకీ దీన్ని చేసుకొనే అదృష్టవంతుడు ఎక్కడో వుంటాడుగాని ఇప్పుడింక పుట్టడుగదా అని గొణుక్కుంటూ పనిలో నిమగ్నమయి పోయింది.

*             *             *

సుచరితతో ఏవో మేరేజ్ విషయాలపై ఏవో కామెంట్సు చేస్తున్న కవితను "అక్కా అమ్మ నిన్ను పిలుస్తోంది" అంది శాంత.

కవిత కొరకు వేసిన కుర్చీ లో కూర్చుంది శాంత.

అదే మొదటిసారి శాంతను చూడడంచేత "మీరేం చదువుతున్నారు" అంది.

"ఫిఫ్త్ క్లాస్,"

ఇది అయిపోయాక ఇంకా చదువుతారా?

మా అమ్మ ఇంక చదవద్దని, అక్కేమో ఎలాగైనా పెద్ద చదువు చదివించాలని అంటుంది.

నిజమే కవిత చెప్పిందాంట్లో అబద్ధం ఏం లేదు. ఈ రోజుల్లో పెద్ద చదువులుంటేగాని త్వరగా ఉద్యోగాలేనా అవుతాయి. మేచస్ అయినా కుదురుతాయి. తన ఉద్దేశం రెండింటికీ ఒకటే క్వాలిఫికేషన్. ఏ పెళ్ళి కొడుకైనా నాకు డిగ్రీ వున్న పిల్లే కావాలి అని అంటున్నాడు ఈ రోజుల్లో తనకి ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోయినా తన భార్య మట్టుకు పెద్ద చదువున్నది కావాలి. కవిత చికాకు పడటం దంటే తప్పేం వుంది. ఉద్యోగం చేయించడం ఇష్టంలేని వాళ్ళకి అంత పెద్ద చదువులు దేనికి, మరో విషయం ఉద్యోగం అవసరం ఉన్నా లేకపోయినా తన భార్య ఉద్యోగం చేస్తోందంటే అదో పెద్ద గొప్ప. వాడు పెద్ద ఆఫీసరైనా కూడా ఆమె ఉద్యోగం చేయాలి ఏం? ఆ ఉద్యోగం ఎంతో అవసరం వున్న వాళ్ళకి అయితే ఎంత బాగుంటుంది. అలా ఆలోచించుకోరే." పెద్దగా స్పీచ్ ఇచ్చిన సుచరిత పూపిరి పీల్చుకుంటూ,—

"ఎంత బాగా చెప్పారండీ. సంఘంలో నేడు జరుగుతున్నవి అరటి పండు వొలిచి చేతిలో పెట్టినట్లు చెప్పారు.

అరే నన్నెందుకు పొగుడుతున్నారు. ఇది అంతా నా మెదడికి తట్టిన సంగతేం కాదు మొన్న ఆదివారంనాడు "నేటి స్త్రీలు వివాహాలు వాళ్ళ ఉద్యోగాలు." చదువు మీద డిబెట్ లో ఫస్టు ప్రైజ్ అందుకున్న మీ అక్క కవిత ఇచ్చిన స్పీచ్ ఇది ఇంతకు ముందు మా కాలేజీ వార్షికోత్సవంలో పాల్గొని నేటి యువతీ యువకుల లవ్ మేరేజస్ ఎలా వున్నాయో పెద్దల ఆమోదం మీద జరిగినవి ఎంత చక్కగా వున్నాయో చెప్పి బెస్టు స్పీకర్ ప్రైజు అందుకుంది తెలుసా?

ఏమిటి? మా అక్క అంత చక్కగా చెప్పిందా? అంది ఆనంద ఆశ్చర్యాలతో శాంత

మీ క్లాస్ క్లవర్ స్టూడెంట్ ఎవరని అడిగితే కవితే అని చెప్పాలి. మీరు కూడా మీ అక్కలా కృషి చేయాలి సుమా.

అక్క ప్రతీ ఉత్తరంలోనూ బాగా చదువుకో అని వ్రాస్తుంది తప్పకుండా కృషి చేస్తాను మీ దీవెనలుంటే అంతే చాలు

"ఎందుకమ్మా పిలిచావు?" అంటూ వంట గదిలోకి వచ్చింది కవిత.

"అమ్మాయి కవితా ఏమిటి చేస్తున్నావ్ ఎంత చెప్పినా వినిపించుకోవుకదా! లేచి చక్కగా జడవేసుకొని ఆ కుంకుమ రంగు ఫుల్ వాయిల్ చీర కట్టుకొని ఆ మాల కట్టి కనకాంబరం పూలు పెట్టుకోవే మరి. ఎందుకే నా వైపు అంత కోపంగా చూస్తావ్" అని అంటూ గ్లాసుల్లో కాఫీ పోస్తూ కేక వేసింది సత్యవతి కూతుర్ని.

ఏమిటమ్మా? ఘడి ఘడికీ నేనీ వేషం వేయలేను నాకు పెళ్ళి చేసుకోవాలనుకున్న కోరిక రోజు రోజుకి చచ్చిపోతోంది. ఎవడో వస్తాడని వాడి ఎదుట నేనో బొమ్మలా కూర్చోవాలిట. ఇంతమంది చూసి వెళ్ళారు. ఇతగాడూ అంతే. వెధవ సంబంధాలతో నా ప్రాణాలు తీసేస్తున్నారు. మగాళ్ళతో సమానంగా అన్ని రంగాలలో దూకామంటారు ఈ ఆడవాళ్లు. ఏది-ఈ పెళ్ళిచూపుల విషయంలో. మరి అలా లేదే! ఏ పిల్లేనా అదే పెళ్ళి కొడుకుని చూసిన పిల్ల

ముందు పిల్లాడికి నచ్చిందో లేదో అని తయపడి పోతారేం. ఈ పిల్ల తల్లి దండ్రులు వాళ్ళదగ్గరనుండి ఏమని వస్తుందో ఉత్తరం అని. ఏం ఆడపిల్ల వాళ్ళకి ఆ పిల్లకి పిల్లాడు నచ్చాడో లేదో పిల్లకు ఇష్టపడ్డాడో లేదో అని వాళ్ళకెం దుకు భయం ఉండక్కర లేదు.

ఏమంటే నీ అతి వాగుడు ఆడపిల్లని అణకువగా లేక పోతే బుగ్గలు నొక్కుకుంటారు. అట్టే వాగక నాకు కావే జవాబులు చెప్పడం, ఇంకో గంటలో వాళ్ళని తీసుకొని మీ నాన్నగారొస్తారు అప్పుడు చెప్పు మీ నాన్నకి ఈ పెడ సరం సమాధానాలు ఆడపిల్లలు పుట్టాక నాలుగు గడపలు ఎక్కకుండా దిగకుండా ఎలాగే మరి?

ఆ... అదే నేనంటున్నదీను ఏం ఆడపిల్లలు, ఎమ్. ఏ లు బి ఏ.లు, ఎం.బి.బి.యస్ లు, ప్లీడర్లు. ఇంజనీర్లు అయి ఓ నాలుగొందలు తెచ్చుకుంటున్నా ఈ గడపలు ఎక్కడం దిగడం ఏమిటి అని అంటున్నా? ఆ మొగపిల్లాడి తల్లి దం డ్రులే ఎందుకు నాలుగు గడపలు ఎక్కి దిగకూడదు? మీ అమ్మాయి చదువుకుందా, మా వాడికి డిగ్రీ ఉన్న పిల్లే కావా లన ఉద్యోగం చేయాలని అలా అన్నీ వున్న పిల్లనైతేనే మా వాడు చేసుకుంటాడు. మరి ఆ పిల్ల తల్లిదండ్రులు పిల్లకి ఎవరూ లేకపోయినా తన కూతురికి పెళ్ళి అవదేమో అని భయపడిపోయి ఉద్యోగం లేనివాడికైనా స్కూల్ ఫైనల్ చదువుకున్న వాడైనా బాధలేదు మేము చదివించు కుంటాం. ఉద్యోగంచేయించుకుంటాం అని వాళ్ళని అడిగం చేసి అందలం ఎక్కించి మరి రెండుకొమ్ములు తెస్తున్నారు ఈ ఆడపిల్లలను కన్న పెద్దమనుష్యులు.

తల్లీ నీకింకా లోకానుభవం తెలియదు. ఈ రోజుల్లో ఆడపిల్లలకి పెళ్ళి చేయడం ఎంత గడ్డు సమస్యగా వుందో నాకేం తెలుసు. పిల్ల కాకికేం తెలుసు వుండేలు దెబ్బ అన్నట్లు నిన్నగాక మొన్న పుట్టిన నువ్వు నాకు నీతులు చెపుతావా అతి వాగుడు వాగక లేచి తెములు." అని పిల్ల మీద విసుక్కుంది సత్యవతి.

ఇంక తల్లితో వాదించి లాభంలేదని తెలుసుకున్న కవిత ఈ రోజుతో ఈ పెళ్ళి చూపుల జంజాటం వదిలిపోవాలి. ఏమిటో ప్రతీ వాళ్ళకీ ఇదో ఆటలావుంది. ఒక వంద మంది పిల్లలని చూడడం ఒక పిల్ల దిబ్బగా వుందనిఅంటే ఇంకో పిల్ల సన్నగా టీ బీ పేషంట్‌లా ఉందని అనడం. మరొకరికి జడ పెద్దది లేదనడం పెళ్ళి కూతుళ్లను చూడ డానికి వచ్చిన ఈ బడుద్ధాయి పెళ్ళికొడుకులు, హేమమాలి నీలా, వాణిశ్రీలా, జమునలా వుంటే చేసుకుంటాం అని ఇలా సినీమా యాక్టర్లతో సరిపోల్చి చూసుకొని అందులో ఏ ఒక్కరిలా ఈ పిల్ల కనిపించకపోయిందా ఇంక ఆ పిల్లకి అందం లేనట్లే లెక్క. ఈ పెళ్ళి చూపులు ఒక 'హాబీ' క్రింద పెట్టుకొని రోజుకో పిల్లను చూడ్డానికి బయలుదేరడం మహా పెద్ద చేసేసుకొనే వాళ్ళలాగ వాళ్ళని లక్ష తొంభై ప్రశ్నలు వేసి ఓ ఓరచూపు విసిరి వీధి మలుపు తిరిగేవాకా వెనక్కి... వెనక్కి తిరిగి మరీ చూసుకుంటూ పోతారు. ఇంటికిపోయి వచ్చింది లేదు. ఇంత కట్నం కావాలి లేక పోతే మాకు వలానా కోరికలున్నాయని మరే విషయం తెలియ పరచరు. మీ అబ్బాయి ఏమన్నాడు మా అమ్మా యిని చూసి అని పిల్లవాళ్ళు ఎవరేనా అడుగుతే. మా వాడు ఇప్పట్లో పెళ్ళి చేసుకోడట అని పిల్లాడి తాలూకు పెద్ద మనుష్యులు ఇచ్చే జవాబు. మరి చేసుకోని దానికెందుకొచ్చి చూసినట్లు అని అడిగే ధైర్యం వీళ్ళకి లేదు. ఒకవేళ ధైర్యంచేసి అడిగినా ఏదో మా బలవంతం మీద వచ్చాడని వెంటనే ఒపీనుని సమాధానం. మనిమ్ము వరివరి విధాల పోతూవుంటే బుర్రలో సుళ్ల తిరిగే ఆలోచనలతో భుజం మీద తువ్వాలు వేసుకొని సబ్బు ఓ చేతితో పట్టుకొని బాత్ రూమ్‌లోకి దూరింది కవిత. (సశేషం)


కథాంజలి

[కథల మాసపత్రిక]

స్థాపితం : 1938.

విడి ప్రతి...0-40 పైసలు,

సం॥ చందా : రూ॥ 7-50

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాదమ్స్

బుక్‌స్టాల్సులోనూ దొరుకును.